'నులి'నిర్మూలనకు కృషి చేయాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే మేఘారెడ్డి
- ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ
- విజయవంతంగా నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

వనపర్తిలో ఆల్బెండజోల్ తినిపిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, జూన్ 20 : నులిపురుగుల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలు తినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు మట్టిలో ఆడడం, ఆ తర్వాత నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయన్నారు. ఈ పురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత ఏర్పడుతుందన్నారు. దీని వల్ల పిల్లలు భుజించిన ఆహారం ఒంటికి పట్టకపోవడం, సరైన ఎదుగుదల ఉండకపోవడం, తరచూ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. 1 నుంచి 19 ఏండ్ల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా తినిపించాలన్నారు. మాత్రలు తినని వారిని గుర్తించి జూన్ 27న ఇంటింటికీ తిరిగి మాత్రలు తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే మేఘారెడ్డి

ప్రతి చిన్నారికి నులిపురుగుల మాత్రలు వేసి రక్తహీనత నివారణకు కృషి చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. అలాగే బాలికల పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న కలెక్టర్‌ను పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేశ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి జయచంద్రమోహన్, జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాసులు, ఎంఈవో శ్రీనివాసులు, హెచ్ఎం ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్నెళ్లకోసారి 'ఆల్బెండజోల్' వాడాలి

పెబ్బేరు, జూన్ 20 : ఏడాది నుంచి 19 ఏండ్ల వయస్సు వారంతా ప్రతి ఆర్నెళకోసారి ఆల్బెండజోల్ మాత్రలు వాడితే నులిపురుగులను నివారించవచ్చని జిల్లా ప్రోగ్రాం అధికారి రామచందర్‌రావు అన్నారు. నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం పెబ్బేరు హైస్కూల్లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యాధికారి చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, వైద్య సిబ్బంది సూర్యనారాయణ, రాజశేఖర్, హెచ్ఎం విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

ధరూర్ మండలంలో..

ధరూరు, జూన్ 20 : మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 650 మంది విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేసినట్లు ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నోడల్ ఉపాధ్యాయులు రాఘవేంద్ర, వెంకటలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికి మాత్రలు వేయాలి

మదనాపురం, జూన్ 20 : నులి పురుగుల నివారణ కోసం ప్రతి చిన్నారికి ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని ఎంపీపీ పద్మావతి అన్నారు. గురువారం స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది కేజీబీవీలో విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలను ఎంపీపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు భవాని, కేజీబీవీ ఎస్‌వో రేణుక, హెల్త్ సూపర్‌వైజర్ ప్రమీల, రిటైర్డ్ టీచర్ రవీందర్ రెడ్డి, ఆరోగ్య వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ మండలంలో..

అలంపూర్, జూన్ 20: పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిచండంతో నులి పురుగులను నివారించవచ్చని మండల వైద్యాధికారి ప్రసూనా రాణి పేర్కొన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య సిబ్బంది ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అయిజ కేజీబీవీలో ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న వైద్య సిబ్బంది

అయిజ మండలంలో..

అయిజ, జూన్ 20: పట్టణంలోని పాఠశాలలు, కళాశాలలు, కేజీబీవీ, అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు చిట్టెమ్మ, శ్రీదేవి, తిప్పమ్మ, కవిత, ఆర్‌కేఎస్‌కే హెల్త్ కౌన్సిలర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

చిన్నంబావి మండలంలో..

చిన్నంబావి, జూన్ 20 : మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల పీఎస్, జెడ్పీహెచ్ఎస్, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు వైద్యసిబంది ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. నులిపురుగులతో కలిగే దుష్పరిణామాలను హెల్త్ సిబ్బంది కేశవులు వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది జహంగీర్, ఏఎన్ఎం అరుణ, అంగన్‌వాడీ, ఆశవర్కర్లు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, జూన్ 20 : గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో వైద్య సిబ్బంది, 1 నుంచి 19 ఏండ్ల వయస్సు ఉన్న పిల్లలకు గురువారం ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. గోపాల్‌పేట మండల కేంద్రంలోని కేజీబీవీలో జెడ్పీటీసీ మంద భార్గవి విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, డాక్టర్ కృష్ణకుమారి, సీహెచ్‌వో సిద్ధిగౌడ్, సూపర్‌వైజర్లు సుచిత్ర, కౌసల్య స్కూల్ ప్రిన్సిపాల్ దీప్తి, ఆశలు పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, జూన్ 20 : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేయించారు. వైద్యాధికారిణి స్వరూపారాణి మాట్లాడుతూ మొత్తం 350మంది విద్యార్థులకు మాత్రలను వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో సురేశ్, సీహెచ్‌వో వెంకటస్వామి, ఏఎన్ఎం సుజాత, ఆశవర్కర్ నర్సమ్మ, పరిమళ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, జూన్ 20 : మండలంలోని సంకిరెడ్డిపల్లి జెడ్పీ హెచ్ఎస్‌లో గురువారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనికలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి హాసియా, వైద్య సిబ్బంది విజయ్‌కుమార్, సమీర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ చైతన్య విద్యార్థులకు..

ఎర్రవల్లి చౌరస్తా, జూన్ 20: పదోపటలంలోని సాయుధ చైతన్య పాఠశాల విద్యార్థులకు ఇటిక్యాల పీహెచ్‌సీ సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. పాఠశాల షాషావలి, ఇన్‌చార్జి ఆంజనేయులు ప్రారంభించారు. 520మంది విద్యార్థులకు వేసినట్లు ఏఎన్ఎం పరిమళ తెలిపారు.

ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలి

గద్వాలటౌన్, జూన్ 20 : నులిపురుగుల నివారణ కోసం పంపిణీ చేస్తున్న ఆల్బెండజోల్ మాత్రలు తప్పక తీసుకోవాలని జెడ్పీ చైర్ పర్సన్ సరిత సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ మాట్లాడుతూ.. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు మాత్రలు తీసుకునేలా చూడాలని ఉపాధ్యాయులు, అధ్యాపకులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సిద్ధప్ప, జిల్లా మహిళా వెల్ఫేర్ అధికారి సుధారాణి, ప్రధానోపాధ్యాయుడు ఇమ్మానియోల్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల, జూన్ 20 : మండల కేంద్రంలోని బాలికోన్నత పాఠశాలను మండల వైద్యాధికారి రాజశేఖర్ సందర్శించి చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.

'నులి' నిర్మూలనతో సంపూర్ణ ఆరోగ్యం

పాన్‌గల్,జూన్20: నులిపురుగుల నిర్మూలనతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలకేంద్రంతోపాటు, రేమద్దుల, అన్నారం తదితర ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హైమావతి, హెచ్ఎంలు శ్రీనివాసులు, నరేందర్, హెల్త్ అసిస్టెంట్లు రాంచందర్, శ్రీలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణకు కృషిచేయాలి

ఆత్మకూరు, జూన్ 20: నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎంపీపీ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని జాతరమైదానం ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్‌తో కలిసి పిల్లలకు మాత్రలను వేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోటేశ్వర్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, వైద్యాధికారి శరత్, అధికారులు పాల్గొన్నారు.

కొత్తకోటలో మాత్రలు వేస్తున్న జెడ్పీవైస్ చైర్మన్, ఎంపీపీ

చిన్నంబావి మండలంలో..

మదనాపురం కేబీజీబీవీలో..

అలంపూర్‌లో మాత్రలు పంపిణీ చేస్తున్న సిబ్బంది

మల్దకల్‌లో ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న వైద్యాధికారులు

పెబ్బేరులో మాత్రలు వేస్తున్న పుర చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్

బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

రంగాపురంలో బాధితులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

పెబ్బేరు, జూన్ 20 : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గురువారం మండలంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన రంగాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కేశపోగు బొజ్జన్న కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే జనుంపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి హన్మంతు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు వనం రాములు, కర్రె స్వామి, వెంకటేశ్, రాజశేఖర్, శంకర్‌నాయుడు, మధు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే వారంలో పూర్తి చేయాలి

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, జూన్ 20 : జిల్లాలోని ప్రతి ఇంటింటికీ తిరిగి మిషన్ భగీరథ నీళ్లు వస్తున్న తీరు, సమస్యలపై చేపడుతున్న సర్వేను ఈ వారాంతంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి ఎంపీడీవో, ఎంపీవోలతో గురువారం వీసీద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన లక్ష్యాలను మాత్రమే కాకుండా గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిని సర్వే చేసి నివేదిక ఇవ్వాలన్నారు. సర్వే పూర్తయిన గ్రామాల నుంచి పంచాయతీ కార్యదర్శితో నివేదిక తెప్పించుకోవాలన్నారు.

అంటువ్యాధులపై ముందస్తు చర్యలు చేపట్టాలి

వానకాలంలో సీజన్‌లో వ్యాధులు మలేరియా, టైపాయిడ్, డెంగీ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వాటిని నివారించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలోని మురుగు కాల్వలను గుర్తించి అందులోని పుడుకుపోయిన మట్టి, చెత్తా చెదారాన్ని ముందుగా తొలిగించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు ఉండే చోట గాంభూజియా చేపలు , ఆయిల్ బాల్స్ వదలాలని, దోమల నివారణకు ప్రతిరోజూ ఫాగింగ్ చేయించాలని సూచించారు. ప్రతి నెలలో 1, 11, 21 తేదీల్లో మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయించాల్సి ఉంటుందని, అందులో భాగంగా శుక్రవారం జిల్లాలోని ప్రతి ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ఫొటోలను శుభ్రం చేయకముందు, చేసిన తర్వాత తీసి పంపించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అపరిశుభ్రతతో వ్యాధులు ప్రబలితే అందుకు పంచాయతీ కార్యదర్శులదే బాధ్యతనని హెచ్చరించారు. ప్రతి గ్రామ పంచాయతీలో హాజరు రిజిస్టర్ ఉండాలని, అందులో మల్టీవర్కర్ల సంతకాలు ఖచ్చితంగా ఉండాలన్నారు. 21వ తేదీ నుంచి తనతో సహా అదనపు కలెక్టర్లు, జెడ్పీసీఈవో, డీపీవోలు గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో యాదయ్య, డీఎల్‌పీవో రఘునాథ్‌రెడ్డి, ఎంపీడీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంపిక పోటీలు

వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

గద్వాల,జూన్ 20 : రాష్ట్రక్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ స్పోర్ట్స్ పాఠశాలల్లో ప్రవేశాలకు విద్యార్థులకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో క్రీడా పాఠశాలలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎనిమిది నుంచి తొమ్మిదేండ్ల లోపు బాలబాలికలు క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతిలో చేరేందుకు గద్వాలలోని ఇండోర్ మైదానంలో ఈనెల 28న జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లో ఉన్న స్పోర్ట్స్ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు 1 సెప్టెంబర్ 2015 నుంచి 31 ఆగస్టు 2016 మధ్య జన్మించిన వారు మాత్రమే అర్హులన్నారు. ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట ఆధార్ కార్డు, స్టడీసర్టిఫికెట్, జనన ధ్రువీకరణ పత్రం, మూడో తరగతి పోగ్రెస్‌కార్డు, కులధ్రువీకరణ పత్రం, ఒరిజినల్‌తో పాటు రెండు జతల జిరాక్స్ కాపీలు, 10 పాస్ ఫొటోలు తీసుకరావాలన్నారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థులు ఈ నెల 28వ తేదీ ఉదయం 8గంటల వరకు సంబంధిత ధ్రువపత్రాలతో ఇండోర్ స్టేడియంలోని జిల్లా యువజన క్రీడల అధికారికి రిపోర్టు చేయాలన్నారు. ప్రతి మండలం నుంచి కనీసం 15 నుంచి 25మంది బాలబాలికలు ఎంపిక పోటీలకు వచ్చేలా సంబంధిత మండల విద్యాధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు జూలై నెలలో రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. అక్కడ ఎంపికైన విద్యార్థులకు క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశం లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో అధికారులు ఇందిర, ఆనందజితేందర్, సురేశ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

జూరాలకు తగ్గిన వరద

గద్వాల, జూన్ 20 : జూరాల ప్రాజెక్టుకు వరద తగ్గుముఖం పట్టింది.ఎగువ నుంచి ఎంత ఇన్‌ఫ్లో అవుతుందో దిగువకు వచ్చిన నీరు వచ్చినట్లు వదులుతున్నారు. జూరాలకు గురువారం ఎగువ నుంచి 2829 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుంది. జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 318.516మీటర్లు కాగా ప్రస్తుతం 318.210 మీటర్లకు చేరుకున్నది. జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 9.657టీఎంసీలు కాగా ప్రస్తుతం 9.029 టీఎంసీలు ఉంది. ఇన్‌ఫ్లో 2829 క్యూసెక్కులు నమోదు కాగా అవుట్‌ఫ్లో 2829 క్యూసెక్కులుగా నమోదైనట్లు జూరాల అధికారులు తెలిపారు.

రోడ్డు కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

అమరచింత, జూన్ 20: పట్టణంలోని నాలుగోవార్డులో చిన్నకుర్మన్న అనే వ్యక్తి రోడ్డు కబ్జా చేసి ప్రజలకు తిరిగేందుకు ఇబ్బందులు కలిగించాడని అతనిపై చర్యలు తీసుకోవాలని ఆ వార్డు కౌన్సిలరు సింధు గురువారం మున్సిపల్ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసింది. అనంతరం విలేకురులతో మాట్లాడుతూ మూడేండ్ల కిందట రోడ్డును కబ్జా చేశారని వార్డు ప్రజలతోపాటు కౌన్సిలర్‌గా తాను మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి ఫిర్యాదు చేసినా పాలవకర్గ సభ్యులతో పాటు అధికారులు ఆ స్థలాన్ని పరిశీలించి కబ్జా చేసినట్లుగా గుర్తించారన్నారు. కానీ ఇప్పటివరకు కబ్జా నుంచి విడిపించడం కానీ, కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా కబ్జా చేసిన వ్యక్తి తనపై కక్ష పెంచుకొని కోర్టు కేసు వేశాడని, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు రోడ్డును కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని కోరారు. లేకపోతే తాను మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహారదీక్షకు చేస్తానని కౌన్సిలరు హెచ్చరించారు.

పాఠశాల నిధులపై ఆడిట్

పాన్‌గల్,జూన్20: మండలకేంద్రంలోని ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో పాఠశాల నిధులపై గురువారం ఆడిట్ నిర్వహించారు. 2023-24 విద్యా సంవత్సరానికిగానూ ప్రభుత్వం మండలంలోని వివిధ పాఠశాల మౌలిక వసతులకోసం గతంలో నిధులు విడుదల చేసింది. ఆయా హెచ్ఎంలు వెచ్చించిన ఖర్చులపై ఆడిట్ చేసే కార్యక్రమం కొనసాగుతుంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్, వెంకటయ్య ఉన్నారు.

ఉన్నతంగా రాణించాలి

గద్వాలటౌన్/ మల్దకల్, జూన్ 20 : ఉచిత పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి హృదయరాజు సూచించారు. జిల్లా కేంద్రంలోని కోటలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం ఉచిత పుస్తకాలను అందజేశారు. మల్దకల్ మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ చదువుతున్న విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను గురువారం ప్రిన్సిపాల్ రమేశ్‌లింగం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పవన్‌కుమార్, శేఖర్, బాలకృష్ణ, నర్సింహులు, శిరీష, అనూష, రేణుక, అధ్యాపకులు రామాంజనేయులు, నర్సింహులు, దేవాసేనారెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

కొత్తకోట,జూన్ 20 : నూతన కలెక్టర్‌గా ఆదర్శ్ సురభి బాధ్యతలు చేపట్టడంతో గురువారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కలెక్టరేట్‌లో కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం పూలబొకే అందజేశారు. కార్యక్రమంలో పీజే బాబు, ప్రశాంత్, కృష్ణారెడ్డి, బీచుపల్లియాదవ్, నాగిరెడ్డి, రామన్‌గౌడ్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

ఆయిల్‌పాం సాగు అంతర పంటల నిధులు విడుదల

వనపర్తి, జూన్ 20 : జిల్లాలో గతేడాదిలో నాటిన ఆయిల్‌పాం తోటల మొదటి సంవత్సర యాజమాన్యం, అంతర పంటల సాగు నిమిత్తం 655 ఎకరాలకు సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాల్లోకి విడుదల చేసినట్లు జిల్లా ఉద్యానశాఖ ,పట్టుపరిశ్రమశాఖాధికారి సురేశ్ తెలిపారు. రైతులకు ఎకరానికి రూ.4200 చొప్పున మొత్తం రూ.27,52,375లక్షలు ఖాతాల్లోకి విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే 2022-23 ఆర్థిక సంవత్సరంలో నాటిన తోటలకు రెండో సంవత్సర యాజమాన్యం నిమిత్తం 858 రైతులకు సంబంధించిన 2917ఎకరాలకు రూ.1,22,54,760లు ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా మన జిల్లాకు విడుదల చేసిందన్నారు. మరో రెండు రోజుల్లో ఆ మొత్తాన్ని ఆయిల్ పాం సాగు చేసిన రైతుల ఖాతాల్లోకి విడుదల చేయడం కోసం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆయిల్ పాం సాగుకు సరిపడే మొక్కలను ఇప్పటికే ప్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కడుకుంట్ల గ్రామంలో నిర్వహిస్తున్న ఆయిల్ ఫాం నర్సరీలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయిల్‌పాం సాగు చేయదలిచిన రైతులు సంబంధిత ఆయిల్‌పాం కంపెనీ క్లస్టర్ అధికారి , వ్యవసాయ విస్తరణ అధికారిని , ఉద్యాన అధికారిని సంప్రదించాలని సూచించారు.

'నీట్' అవకతవకలపై విచారణ చేపట్టాలి

అమరచింత, జూన్ 20 : నీట్ అర్హత పరీక్ష నిర్వహణలో

అమరచింతలో రాస్తారోకో చేస్తున్న నాయకులు

జరిగిన అవకతవకలపై తక్షణమే సీబీఐ విచారణ చేపట్టాలని గురువారం మండలకేంద్రంలో సీపీఎం నాయకులు రోడ్డు రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం నాయకులు ఆజయ్, వెంకటేశ్, రమేశ్ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులు కష్టపడి చదువుకొని పరీక్షలు రాస్తే పరీక్ష పేపర్ లిక్ చేయడంతో అనర్హులకు మంచి ర్యాంకులు సాధించారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అవకతవకలపై సీబీసీ విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు సీపీఎం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

తైక్వాండో శిక్షణతో శారీరక దారుఢ్యం

అయిజ, జూన్ 20: తైక్వాండో శిక్షణతో విద్యార్థుల శారీరక దారుఢ్యం కలిగి ఉంటారని తైక్వాండో మాస్టర్లు మధుకుమార్, షేక్షావలి ఆచారి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వేసవిలో శిక్షణ తీసుకున్న 80 మంది తైక్వాండో విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.క్రమశిక్షణ, పట్టుదలతో శిక్షణ తీసుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మెడల్స్ సాధించాలని కోరారు.

హెడ్‌కానిస్టేబుల్‌కు అభినందన

ఉండవెల్లి, జూన్ 20: మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందడంతో సీఐ రవిబాబు అభినందించి రెండు పట్టీలతో అలంకరించారు. విధులపై అకింతభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసులు పాల్గొన్నారు.

రజక సంఘ భవనం ప్రారంభం

చిన్నంబావి, జూన్ 20: మండలంలోని పెద్దమారూర్ గ్రామంలో నిర్మించిన రజక భవన నిర్మాణాన్ని గురువారం ఎంపీపీ సోమేశ్వరమ్మ , జెడ్పీటీసీ వెంకట్రామమ్మలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రజకులకు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని ఇచ్చిన మాట ప్రకారం ఎంపీపీ నిధుల నుంచి రూ.5లక్షలు, సొంత డబ్బులు రూ.8లక్షలతో భవన నిర్మాణం ఏర్పాటు చేశామని ఎంపీపీ అన్నారు. అనంతరం రజక సంఘం నాయకులు ఎంపీపీని శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ నర్సింహారెడ్డి, మద్దిలేటి, రామస్వామి, బీఆర్ఎస్ నాయకులు, రిటైర్డ్